

రామడుగు మండలంలోని దేశరాజుపల్లిలో గీత కార్మికుడికి మ్యానిఫెస్టో చూపిస్తూ ఓటు అడుగుతున్న ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి: కొలిమికుంటలో కారు గుర్తుకు ఓటేయాలని ఓటరు కాళ్లు మొక్కి అభ్యర్థిస్తున్న మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు

# గడపగడపకూ బీఆర్ఎస్

- మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ
- కారు గుర్తుకు ఓటేయాలని వినతి
- సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని అభ్యర్థన
- జోరుగా ప్రచారం చేస్తున్న నాయకులు



గంగాధర: వెంకంపల్లిలో మా ఓటు కారు గుర్తుకే అంటూ నినదిస్తున్న గ్రామస్తులు

చొప్పదండి, (రామడుగు) నవంబర్ 16: చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ మండలంలోని దేశరాజుపల్లిలో ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించి ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎల్కపల్లి లచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దొబ్బల మధు, మ్యాన మురళీధర్, గాండ్ల తిరుపతి, లింగంపల్లి రాంప్రసాద్, ఊరడి శ్రీకాంత్, ఆకుల జగన్, నిమ్మనవేణి సురేశ్, వేముల శంకర్, జిల్లెల శ్రీనివాస్, గజ్జల రాకేశ్, కత్తరపాక కనకయ్య, నర్సయ్య, బొల్లం రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్16 : మండలంలోని కొలిమికుంటలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి సుంకె రవిశంకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం ఓటర్ల కాళ్లు మొక్కి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. కారు గుర్తుకు తప్పకుండా ఓటు వేస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. ప్రచారంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్యాల మహేందర్, ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ చొక్కల్ల తిరుపతి, పోగుల రమేశ్, చొక్కల్ల లక్ష్మణ్, ఎగొల్లపు రాజు, మల్యాల నారాయణ, సత్తు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 16: మండలంలోని వెంకంపల్లి, ఒద్యారం, బూరుగుపల్లి, గర్శకుర్తిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో గంగాధర, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలసంకుల అనంతరావు, సర్పంచులు ముక్కెర మల్లేశం, అలువాల నాగలక్ష్మీతిరుపతి, ఎంపీటీసీలు ముద్దం జమునానగేశ్, దూలం లక్ష్మీశంకర్‌గౌడ్, తడిగొప్పుల రజితారమేశ్, నాయకులు కర్ర బాపురెడ్డి, ఆకుల మధుసూదన్, సలువాజి విద్యాసాగర్‌రావు, పోకల మల్లేశం, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, గుండవేణి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.



గంగాధర: ఒద్యారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: గర్శకుర్తిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ‘సుంకె’ను మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యేగా భారీ మెజార్టీ ఇవ్వండి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్ రావు

బోయినపల్లి, నవంబర్ 16: పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రదాతగా నిలిచిన సీఎం కేసీఆర్ బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, ఆయనను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం బీజేపీ నాయకుడు అడుకు శ్రీనివాస్‌తో పాటు దాదాపు 250 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం రవీందర్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కూడా విద్యుత్తు, రైతుబంధు అందడం లేదన్నారు. నిరంతర విద్యుత్తు, రైతుబంధును అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం కొదురుపాకలో ఇంటింటా ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ అమిత్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య పాల్గొన్నారు.



బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్ రావు



కొదురుపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకులు



కొడిమ్యాల మండలంలోని నర్సింహులపల్లిలో చేనులో రైతును ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ, నాయకులు

## ‘రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి’



ప్రచారం చేస్తున్న ఎంపీపీ స్వర్ణలత

కొడిమ్యాల, నవంబర్ 16: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాచుపల్లిలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, నర్సింగపూర్‌లో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి రవిశంకర్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో సర్పంచులు ఎగుర్ల తిరుపతి, అంబటి లత, తిరుమలేశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వియోగం చేసుకోవాలి

చొప్పదండి, నవంబర్ 16: మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమన్యాలు చొప్పదండి మండల విద్యాధికారి కార్యాలయంలో ఆధార్ పర్మినెంట్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో వేణుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో చదువుతున్న ఒకటో తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఐదేళ్ల నుంచి 17 ఏండ్ల లోపు గల విద్యార్థులు పూర్తి ఉచితంగా ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆధార్ సెంటర్ కేవలం పని దినాలలో మాత్రమే ఉంటుందని తెలిపారు.

## చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ

చొప్పదండి(రామడుగు), నవంబర్16: చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గల స్టాటిక్ సర్వేలెన్సు టీం చెక్‌పోస్ట్‌ను గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, బీఎస్‌ఎఫ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్నీ ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

## మల్యాలలో కేంద్రసాయుధ బలగాల కవాతు




కవాతు చేసిన కేంద్ర బృంద బలగాలతో మల్యాల సర్కిల్ పోలీసులు

మల్యాల, నవంబర్ 16: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం పోలీసులు, బీఎస్‌ఎఫ్ బలగాలు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని గడి బూర్జు నుంచి మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా, స్థానికులు అడుగడుగునా కేంద్ర బృందాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగిత్యాల డీఎస్పీ వెంకట స్వామి, బీఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దీప్‌అంకర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ముందస్తుగా కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్, మల్యాల సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు తీగల అశోక్, కందుకూరి కుమారస్వామి, సతీశ్‌కుమార్, వెంకట్రావ్, ఆర్ఐ వేణు, కేంద్ర సాయుధ బలగాల సభ్యులు, డిస్ట్రిక్ట్ గార్డులు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.